క్లుప్తంగా

ఉత్తమ ఉద్యోగి అవార్డు



అవార్డుఅందుకున్న ఈఎంటీ సతీశ్‌రెడ్డి

శంకరపట్నం: స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని కేశవపట్నం 108 ఈఎమ్‌టీ సతీశ్‌రెడ్డి గురువారం మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం అందించినందుకు అవార్డు లభించిందని సతీశ్‌రెడ్డి తెలిపారు.

కార్యదర్శుల కార్యవర్గం



నూతన కార్యవర్గసభ్యులతో ఎంపీడీవో శంకర్

గన్నేరువరం: గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గాన్ని గురువారం మండలంలోని జంగపల్లిలో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎంపీడీవో శంకర్, ఎలక్షన్ పర్యవేక్షకులుగా ఎంపీవో శ్రీనివాస్ వ్యవహరించారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి(గన్నేరువరం), అధ్యక్షుడిగా రాకేష్(పీచుపల్లి), ఉపాధ్యక్షుడిగా హనీఫ్‌ద్దిన్(గుండ్లపల్లి), ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్(యాస్వాడ), జాయింట్ సెక్రటరీగా అనూహ్య(మైలారం), కోశాధికారిగా సుష్మారెడ్డి(పారువెల్ల), కార్యవర్గ సభ్యులుగా సుమంత్(జంగపల్లి), కిరణ్(గోపాల్‌పూర్), ఉపేందర్(చొక్కారావుపల్లె), అరుణ్(ఖాసీంపేట), రాజు (చాకలివానిపల్లె), పాషా(చీమలకుంటపల్లి), రాజశేఖర్(మాదాపూర్), పద్మ(సాంబయ్యపల్లె), సాయిలు(గునుకులకొండాపూర్), మహేందర్(హన్మాజిపల్లె) నియామకమయ్యారు.

ఆటో యూనియన్



ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ ఆటో యూనియన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా జక్కని సారంగపాణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దాసారపు సమ్మయ్య, కోశాధికారిగా మామిడి గణేశ్‌ను ఆటో యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాయీబ్రాహ్మణ కమిటీ

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముత్యాల సతీశ్, ప్రధాన కార్యదర్శిగా నారాయణదాసు అనిల్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా శంకర్‌ను ఎన్నుకున్నామని మండల అధ్యక్షుడు నారాయణదాసు కార్తిక్ తెలిపారు. ఈ సందర్భంగా నూనత కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటు పడుతామని, నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

హుజూరాబాద్‌రూరల్: రూ. రెండు లక్షల రుణమాఫీని హర్షిస్తూ మండలంలోని రంగాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. నాయకులు నర్సింహారెడ్డి, రాజేందర్, రమేశ్, రాజయ్య, సతీశ్, తిరుపతి, శ్రీను, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

వ్యాయామశాలను వినియోగించుకోవాలి



వ్యాయామం చేస్తున్న ఎస్సై అనూష

చొప్పదండి: ప్రతి ఒక్కరికీ వ్యాయామం ఆవశ్యకత పెరిగిందని ఎస్‌ఐ గొల్లపల్లి అనూష అన్నారు. పట్టణంలోని మంచిర్యాల రోడ్డులో ఏర్పాటు చేసిన ఎలైట్ వ్యాయామశాలను గురువారం ప్రారంభించారు. శారీరక, మానసిక ఉల్లాసం కోసం వ్యాయామం చేయాలని వ్యాయామశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొమ్ముల రమణారెడ్డి, భూంరెడ్డి, రాజారెడ్డి, తదితదరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఊరూరా మువ్వన్నెల జాతీయ పతాకం రెపరెపలాడింది. కోర్టు, మున్సిపల్ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలు, కార్యాలయాల్లో, ఆయా పార్టీల ఆఫీసుల్లో, వివిధ సంఘాల కార్యాలయాల్లో జెండా ఎగరేసి జాతీయగీతం ఆలపించారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్: క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



చొప్పదండి: క్యాంపు కార్యాలయంపై జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



హుజూరాబాద్: జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, తదితరులు



తిమ్మాపూర్: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డీపీవో రవీందర్



చొప్పదండి: జెండా ఎగురవేస్తున్న చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, తదితరులు



రామడుగు: అల్ఫోర్స్ స్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



శంకరపట్నం: దేశనాయకుల వేషధారణలో చిన్నారులు



తిమ్మాపూర్: శ్రీచైతన్య స్కూల్‌లో...



జమ్మికుంట: జెండా వందనం చేస్తున్న సీఐ రవి, పోలీసులు



చొప్పదండి: సైనికుడిని సన్మానిస్తున్న రాగంపేట గ్రామస్తులు

సంక్షిప్త వార్తలు

● **ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు**

చొప్పదండి: పట్టణంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు నిర్వహించారు. రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, జర్నలిస్టులు పోటీల్లో పాల్గొనగా నాయకుల జట్టు గెలుపొందింది. కౌన్సిలర్ కొత్తూరి మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి పాల్గొని బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహేశ్, మాజీ ఎంపీపీ రవీందర్, సాంబయ్య, చంద్రశేఖర్‌గౌడ్, గంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్, గంగయ్య, నలుమాచు రామకృష్ణ, రాజశేఖర్, సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, మరిమడ్ల రాజు పాల్గొన్నారు.

● **మంత్రులను కలిసిన నాయకులు**

రామడుగు: రామడుగు మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మర్రి కుమార్‌స్వామి ఆధ్వర్యంలో గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో కలిశారు. ఈ సందర్భంగా సమస్యలను తెలియజేశారు. కార్యక్రమంలో దివ్యాంగులు శంకరయ్య, శ్రీనివాస్, మహేశ్‌చారి, ఆంజనేయులు, రవీందర్, సంపత్, అంజయ్య, శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

జమ్మికుంట: జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరైన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ల పెల్లి రాజేశ్వర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● **రూ.లక్షన్నర సాయం**

చొప్పదండి: మండంలోని ఆర్నకొండ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు, ఏఎంసీ డైరెక్టర్ ఎల్లాల ఆదిరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయలు అందించారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెజిడెంట్ పద్మాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ముద్దం తిరుపతిగౌడ్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, కొట్టె అశోక్, మచ్చ రమేశ్, పురం రాజేశం పాల్గొన్నారు. ఎల్లాల ఆదిరెడ్డితో పదోతరగతి చదివిన స్నేహితులు రూ. 50 వేలు గురువారం కుటుంబ సభ్యులకు అందించారు.

● **ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలు**

హుజూరాబాద్: కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్ పార్టీ కార్యాలయంలో, అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కేకును ప్రణవ్ కట్ చేశారు. బస్టాండ్ వద్ద అన్నదానం , పార్టీ కార్యాలయంలో రక్తదానం నిర్వహించారు.

● **శివాలయంలో ప్రత్యేక పూజలు**

జమ్మికుంట: పట్టణంలోని శివాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రణవ్ ప్రత్యేక పూజలు చేశారు. శివాలయంలో అన్నదానం, అయ్యప్పస్వామి దేవాలంలో స్వాములకు భిక్ష నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద నాయకులు ఘనంగా సన్మానించారు. దేశినికోటి, మల్లయ్య, సాయిని రవి, సారంగపాణి, సుంకరి రమేశ్, బొంగోని వీరన్న, మారపల్లి భిక్షపతి, దేశిని రాధ సదానందం, దిడ్డి రాము, రవికంటి రాజు, సదయ్య, పుల్లూరి సదానందం, పూదరి రేణుక శివకుమార్, సజ్జు, సత్తిరెడ్డి, ముద్దమల్ల రవి, అయోధ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● **అస్వస్థతకు గురైన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ**

శంకరపట్నం: ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున అస్వస్థతకు గురయ్యారు. మండల ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసేందుకు కూతురుతో కలిసి కారులో వస్తుండగా మార్గమధ్య అస్వస్థతకు గురయ్యాడు అయినా జాతీయ జెండాను ఎగరేసి వెళ్లిపోయారు. ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురైనట్లు సమాచారం.

● **నీటి శుద్ధీకరణ యంత్రం వితరణ**



నీటిశుద్ధీకరణ యంత్రం అందిస్తున్న అంజయ్య

తిమ్మాపూర్: మండలంలోని నేదునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాచర్ల ట్రస్ట్ అధ్యక్షుడు అంజయ్య గురువారం నీటిశుద్ధీకరణ యంత్రం అందించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి వాటర్ ప్యూరిఫైడ్ అందించామని, భవిష్యత్‌లో ట్రస్ట్ సహకారం అందిస్తామన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సొంతంగా బాస్కెట్ బాల్ కోర్టు నిర్మిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు గత పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ.5 వేల చొప్పున నగదు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, నాయకులు రామకృష్ణారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు



చిగురుమామిడి: బహుమతులు అందిస్తున్న ఎస్సై రాజేశ్, హెచ్‌ఎం, టీచర్లు

మానకొండూర్‌రూరల్: పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వర్గీయ నూనె వెంకన్న జ్ఞాపకార్థం ఆయన కుమారులు నూనె విజయ్ నగదు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో హెడ్‌మాస్టర్ శ్రీనివాస్, చైర్‌పర్సన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న తొమ్మిది మంది ఉర్దూ మీడియం విద్యార్థులకు బిగ్‌హెల్ప్ ఫౌండేషన్ ద్వారా స్వాతంత్ర్య దినోత్సవం రోజున నగదు అందజేశారు.. పిల్లలకు మెరిట్ అవార్డు అందజేసి ప్రోత్సహిస్తున్న ఫౌండేషన్‌కు హెచ్‌ఎం శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

చిగురుమామిడి: విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలని ఎస్సై బి. రాజేశ్ తెలిపారు. చిన్నముల్కనూర్‌లోని ఆదర్శపాఠశాల, ఇందుర్తి, చిగురుమామిడి జెడ్పీపాఠశాలల్లో బుధవారం మాదకద్రవ్యాలు- ప్రభావం అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులను ప్రదానం చేశారు. చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: ఆరేళ్లుగా పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన మండలంలోని జూపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. గ్రామానికి చెందిన స్వర్గీయ తాళ్లపల్లి శంకరయ్యగౌడ్ స్మారకార్థం కుమారులు అమరేందర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, అశోక్‌గౌడ్ బహుమతులు ఇస్తున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు మాధవరావు, సబితారెడ్డి, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల అంకూస్ తదితరులు ఉన్నారు.

పరీక్ష ప్యాడులు పంపిణీ

వీణవంక: మండలంలోని బేతిగల్ ప్రభుత్వ పాఠశాలలో సిన్జెంటా కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, మధ్యాహ్న భోజన ప్లేట్లు, పెన్నులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులకు సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోరె సారయ్య, మాజీ



చొప్పదండి: క్రీడా దుస్తులతో విద్యార్థులు

కలశాల ఊరేగింపు

చొప్పదండి: పట్టణంలో శ్రీపరంజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అమ్మవారి జన్మదినం పురస్కరించుకొని పుర వీధుల గుండా కలశాల ఊరేగింపు నిర్వహించారు. పక్షం రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు. మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట: విద్యార్థిని సన్మానిస్తున్న సీఐ రవి

ఎంపీటీసీ స్వామి, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, గొట్టిముక్కుల రవీందర్‌రావు, మాసాడి మాదవ రావు, బాలగోని శ్రీనివాస్, భిక్షపతి, జీపీ కార్యదర్శి శివకోటి, కారొబార్ పల్లెర్ల మహేశ్ ఉన్నారు.

విద్యార్థిని అభినందించిన సీఐ

జమ్మికుంట: పట్టణానికి చెందిన గూడూరి వెంకట సూర్యతేజ ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో 720 మార్కులకు 706, స్టేట్ లెవల్‌లో 9వ ర్యాంక్ సాధించగా టౌన్ సీఐ వరంగంటి రవి గురువారం అభినందించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్‌ఐ వివేక్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తులు అందజేత

చొప్పదండి: తాను చదువుకున్న పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 140 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించి పూర్వ విద్యార్థి ఉదారత చాటుకున్నాడు. మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇరవై నాలుగేళ్ల కిందట పదో తరగతి పూర్తి చేసిన కంకణాల విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థులందరికీ దుస్తులు పంపిణీ చేశాడు. గెజిటెడ్ హెచ్‌ఎం ప్రమీల పది ఫలితాల్లో తొలి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.నాలుగు వేల ప్రోత్సాహం అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్ దీక్షిత్, లక్ష్మణ్, సీఆర్పీ అశోక్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇల్లందకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దేవనూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్‌షిప్‌లు, క్రీడా దుస్తులను ట్రస్ట్ అనుసంధానకర్త నల్ల దేవేందర్‌రెడ్డి అందజేశారు. విద్యార్థులు చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో పాటు సంస్కారం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం దేవేందర్‌రెడ్డిని హెచ్‌ఎంజీ. సాంబయ్య, ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు హెచ్‌ఎం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీచర్లు సీహెచ్.వేణు, కె.సత్యం, జయప్రకాశ్, శంకర్, సురేష్, రాధిక, కౌసల్య, సమ్మిరెడ్డి, పరమేశ్వర్ పాల్గొన్నారు.



వీణవంక: బహుమతులు అందిస్తున్న నాయకులు

ఏడాది కావస్తున్నా పూర్తికాలే..

- పూర్తికాని కాసారం–గర్షకుర్తి రోడ్డు నిర్మాణ పనులు
- గతేడాదిలో నిధులు మంజూరు, పనులకు శంకుస్థాపన
- పట్టించుకోని అధికారులు, పాలకులు.



పనుల ప్రారంభోత్సవంనాటి శిలాఫలకం





బురదమయంగా కాసారం-గర్షకుర్తి రోడ్డు

గంగాధర: దేవుడు వరమిచ్చినా...పూజారి కరుణించని చందంలా మారింది మండలంలోని కాసారం-గర్షకుర్తి రోడ్డు పరిస్థితి. గంగాధర-బోయినిపల్లి రోడ్డు నుంచి కాసారం ద్వారా గర్షకుర్తి వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరయ్యాయి. గతేడాది అక్టోబర్‌లో అప్పటి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కానీ రోడ్డు నిర్మాణ పనుల తీరు ఆరంభశూరత్వమైంది. పనులు ప్రారంభించి దాదాపు ఏడాది కావస్తున్నా రోడ్డు నిర్మాణం పూర్తయిందిలేదు. నిధులు మంజూరు కావడం, పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసినా రోడ్డు మరమ్మతులకు నోచుకోక పోవడంతో అధ్వానంగా తయారైంది. రోడ్డు మొత్తం గుంతలు, బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు, ప్రయాణికులు గ్రామస్తులు వాపోతున్నారు. చినుకు పడితే గుంతల్లో నీరు నిలిచి బురదనీరు ఒంటిపై పడుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లకొమ్మలు రోడ్డుపైకి రావడంతో దారి ఇరుకుగా మారింది. దీంతో వాహనాలు ఎదురెదురుగా వస్తే వెళ్లలేని దుస్థితి, వానపడితే బురదమయంగా, ఎండకొడితే రోడ్డంతా దుమ్ములేస్తుందని అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లు అధ్వానం



కాసారం–గర్షకుర్తి రోడ్డు నుంచి బోయినిపల్లి ప్రధాన రోడ్డు ద్వారా గర్షకుర్తి నుంచి తాడిజర్రి, రంగరావుపల్లి, కురిక్యాల గ్రామాల నుంచి జగిత్యాల ప్రధాన రహదారి గుండా గంగాధరకు చేరుకోవచ్చు. కానీ రెండు రోడ్లు గుంతలమయంగా మారాయి. ఈ రోడ్ల మీద వెళ్లాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సిందే.

– మహేశ్, కాసారం

పనులు ప్రారంభించాలి



కాసారం–గర్షకుర్తి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి. రోడ్డునిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ఏడాది కావస్తోంది. అయినా పనులు పూర్తి కాలేదు. రోడ్డుపై నడవడానికి, వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. పనులు పూర్తి చేసే వరకైనా రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి.

– వేముల దామోదర్, మాజీ సర్పంచ్, కాసారం